మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి

సోమవారం 28 అక్టోబరు 2024 పేజీలు 8

### నారాయణపేటలో అట్టహాసంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు)

# జిల్లా ప్రథమ మహాసభ

**- ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్, ఎస్పీ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు.**







**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం అట్టహాసంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని శాసనపల్లి మార్గంలో గల శ్రీ లక్ష్మి బాంకెట్ హాల్ లో టీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ కోయిలకొండ నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాసభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సీతా పట్నాయక్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజంలో ఎంతో బాధ్యత కలిగిన వృత్తి జర్నలిజమని, జర్నలిస్టులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని వృత్తిపరంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు. సీనియర్ జర్నలిస్టులు నేటితరం జర్నలిస్ట్ లకు సలహాలు సూచనలు ఇచ్చి వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. నారాయణపేట జిల్లాలో జనరలిస్టులు అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతున్నారని ఆమె కితాబు నిచ్చారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో జర్నలిస్టుల సహకారం ఎంతో ఉందని ఆ సమయంలో ఇక్కడ కలెక్టర్ గా పనిచేసిన కోయ శ్రీ హర్ష, జిల్లా అధికారులు ప్రస్తావించిన సందర్భాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. వెనుకబడిన నారాయణపేట జిల్లా ను అభివృద్ధి పథంలో నిలిపేందుకు జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా నారాయణపేటలో టీయూడబ్ల్యూజే ప్రథమ మహాసభ నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు. మహాసభకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి వచ్చిన జర్నలిస్టులకు కలెక్టర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా మీడియాకు ప్రాధాన్యత ఉందని, ప్రపంచంలో ఎక్కడ ఏ సంఘటన మీడియా ద్వారా నిమిషాల వ్యవధిలో సమాచారం తెలుస్తుందన్నారు. జిల్లా పోలీసు శాఖకు మీడియా కోఆర్డినేషన్ అవసరమన్నారు. జిల్లా అభివృద్ధి సాధనలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఎలాంటి అవసరం ఉన్న జిల్లా ఎస్పీ కార్యాలయం తలుపులు తెరిచే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కొన్ని సందర్భాలలో తనను నేరుగా సంప్రదించక పోయినా పి ఆర్ వో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలిపారు. ప్రథమ మహాసభలకు వచ్చిన జర్నలిస్టులందరికీ ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. టీయు డబ్లూ జే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలి రామాంజనేయులు, కన్నయ్య, భీమ్సేన్ రావు, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పడాకుల శ్రీనివాసు, కౌన్సిలర్ మహేష్, వామపక్ష నాయకులు బి రాము, తో పాటు జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చండి

- **బాలానగర్ ను మునిసిపాలిటీ చేయండి**
- **సీఎం రేవంత్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**
- **సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్ ను మునిసిపాలిటీ గా మార్చాలని సైతం కోరారు. అలాగే నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు గ్రామాన్ని , జడ్చర్ల మండలంలోని జడ్చర్ల రూరల్ నీ మండల్ గా ఏర్పాటు చేయాలని కోరారు.సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయం గా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మునిసిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతం లోని బాలానగర్, నందారం, గండీడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.

# మహబూబ్ నగర్ అభివృద్ధి కి సహకరిస్తా

### - సియం రేవంత్ రెడ్డి

- **పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్, లా కళాశాల లకు క్యాబినెట్ ఆమోదం**
- **ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యేలు**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పాలమూరు విశ్వవిద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇంజనీరింగ్ మరియు లా కళాశాలకు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అనుమతి లభించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివాసంలో ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమం లోని నవరత్నాలు గురించి ముఖ్యమంత్రి కి వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే 200 మంది పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా నీట్ మరియు ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ముఖ్యమంత్రి అభినందించారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయడానికి అన్నివిధాలా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే లు తెలిపారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థి దశనుండే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలో అండర్ 14, 19 విభాగంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే యువత విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలన్నారు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన తెలంగాణ క్రీడాకారులు పాల్గొని విజయం సాధించాలన్నారు, 27నుంచి 29 వరకు మూడు రోజుల పాటు క్రీడలు కొనసాగుతాయని బిసి గురుకుల ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు విద్యను అందించాలని సూచించారు, క్రీడల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధ్యాపకులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, ఆర్ సి ఓ వెంకట్ రెడ్డి, బీసీ అభివృద్ధి అధికారి ఖాజా నజీమ్ అలీ, కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, బొమ్ము ఆంజనేయులు, జిల్లెల్ల రాములు, రమాకాంత్ రెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## కోదండరామును కలిసిన మధు



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఇటీవల నూతనంగా మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరామును ఆదివారం రోజు హైదరాబాదులో గద్వాల జిల్లా యువ నాయకుడు మధు కుమార్ కలిసి గద్వాల జిల్లాలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్సీ తో చర్చించారు. ముందుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్. కోదండ రాముకు జిల్లా యువ నాయకులు మధు కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో జరుగుతున్న పలు విషయాలపై ఎమ్మెల్సీ కోదండరాముతో మధు కుమార్ పాల్గొని అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## వనపర్తి నూతన సిఐ ఎం కృష్ణయ్య ను సన్మానించిన ఐ. హెచ్. ఆర్. ఓ. జిల్లా కమిటీ



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా నూతన సిఐ గా నియమితులైన ఎం కృష్ణయ్య ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిటి శ్యామ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు బాలముకుందం ,జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు , జిల్లా ఎగ్జిక్యూటివ్ మేంబర్ గొర్ల శైలేన్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయాల్లో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని మరియు నూతన చట్టాలపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని ,అందరూ సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నెల్విడి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి జన్మదినం సందర్బంగా పర్కాపురంలోని మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కొండన్న యాదవ్, తిరుపతయ్య యాదవ్, నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు

### - వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు

### - రాష్ట్ర మాల మహానాడు నాయకుడు శ్రీనివాసులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అని రాష్ట్ర మాల మహానాడు నాయకుడు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా లోని అలంపూర్ తాలూకా గద్వాల తాలూకా నుండి మాల మహానాడు నాయకులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున నాగర్ కర్నూల్ లోని ఆదివారం జరిగే మాలల ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ అనేది ఎస్సీలను విడదీయడమే అని అన్నదమ్ముల కలిసి ఉన్న ఎస్సీలను కొంతమంది నాయకులు కుల చిచ్చు పెడుతూ ఎస్సీలను విడదీస్తున్నారని కానీ ఎస్సీ వర్గీకరణ అనే అంశం స్పష్టంగా గతంలో సుప్రీంకోర్టు వ్యతిరేకించిందని ప్రస్తుతం బడ రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టులో వేయించారని రాజ్యాంగం ప్రకారం ఎస్సీలను విడదీయాలని ఎక్కడ చెప్పలేదని లోక్సభలో ముందుగా బిల్లు ప్రవేశపెట్టి తీర్మానం చేయాల్సిన నాయకులు లోక్సభలో తీర్మానాలు చేయకుండా ఎస్సీల మధ్య విభేదాలు పెట్టి విడదీసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును దేశంలోని ఎక్కువ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. అందుకే నాగర్ కర్నూల్ జిల్లాలోని మాలల ఆత్మగౌరవ సభ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ కి తెలిసే విధంగా ఇక్కడి నుండి మాలల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేసి ముందు ముందు మాలల యొక్క ప్రతాపం చూపిస్తామని వారి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్ ,నడిపి బాబు ,పరశురాముడు, అనిల్ కుమార్, రంగముని, మాజీ ఎంపిటిసి మునిస్వామి ,బలగం నాగరాజ్ ,వివిధ మండలాలు గ్రామాల నుండి అధికంగా తరలి వెళ్లారు.

# ఆయన రూటే ...సపరేటు...

- రైతులకు ఆయన జాడ కరువు
- అతని జీతం లక్షకు పై మాటే
- కాపాడుతున్న మండల స్థాయి అధికారి
- విధులకు వస్తున్నట్లు నెల నెల రిపోర్ట్
- లైన్ ఇన్స్పెక్టర్ ఎవరో మాకు తెలియదు అంటున్న రైతులు
- కలెక్టర్ విచారణ చేయాలంటున్న రైతులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన మండల లైన్మెన్ కనిపించడం లేదని రైతులు లబోదిబోమంటున్నారు. విధి నిర్వహణలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిన లైన్ ఇన్స్పెక్టర్ విద్యుత్ కాంతుల లో అందనంత దూరంగా ఉన్నారు లక్షలలో ఉపాధి పొందుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రైవేటు వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. రైతు సమస్యలను ప్రైవేటు ఎలక్ట్రిషన్ చేతుల్లో పెట్టి తన వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా చూసుకుంటూ విధులు నిర్వహించాల్సిన మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులకు హాజరుకాకుండా నెలకు లక్షలలో జీతం తీసుకుంటున్నారని ఆరోపణలు రైతులు చర్చించుకుంటున్నారు. రైతు ఇబ్బందులను గుర్తించి రైతులను జోబులను దోచేసుకుంటున్న ప్రైవేటు విద్యుత్తు వ్యక్తులు తాము అందినంత దోచుకోవడమే మా నైజం అని రైతులను ఇబ్బందుల పాలు చేస్తూ లక్షలలో వసూలు చేస్తున్నారని ఆరోపణలు దండిగా ప్రైవేటు వ్యక్తులపై ఆరోపణలు వస్తున్నాయి. గ్రామ ప్రాంతాలలోని సమస్యలను సైతం ప్రభుత్వ విద్యుత్ అధికారులు కాదని ప్రైవేటు విద్యుత్ వ్యక్తులే గ్రామాలలో విద్యుత్ సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్ ఇన్స్పెక్టర్ గా నేటికీ చూడని గ్రామ ప్రజా ప్రతినిధులు అతని మండల లైన్ ఇన్స్పెక్టర్ ఎవరో మాకు తెలియదు అని అతనిపై ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులకు హాజరు కాని లైన్మెన్ పై మండల స్థాయి అధికారి కన్నెత్తి చూడని అధికారులు ఉన్నారంటే రైతులు ఆశ్చర్యపోతున్నారు. రెండు సంవత్సరాలుగా మండల విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా రైతులతో స సంబంధాలు పెట్టుకోకుండా దూరంగా ఉంటున్న మండల లైన్ విద్యుత్ ఇన్స్పెక్టర్ ఉన్నారంటే అది అలంపూర్ మండల స్థాయిలో అతను తన హవా ను ,నడిపిస్తూ ఉన్నారని అతనిపై ఆరోపణలు చాలా ఉన్నాయి. ప్రతినెల లక్షల రూపాయల లో జీతాలు తీసుకుంటున్న విధులపై నిర్లక్ష్యం చూపిస్తున్న మండల లైన్ ఇన్స్పెక్టర్ పై సంబంధిత మండల స్థాయి తాలూకా స్థాయి అధికారులు ఎందుకు ఇతనిపై చర్యలు తీసుకోవడం లేదని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో ప్రజలకు విద్యుత్ సమస్యలను ప్రజా నాయకులు స్పందించడం పరిపాటే కానీ గ్రామాలలోని నాయకులకు సైతం మండల లైన్ ఇన్స్పెక్టర్ ఎవరో తెలియక పోవడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సంబంధిత విద్యుత్ అధికారుల అండదండలతో విధులకు డుమ్మా కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి .వర్షాకాలంలో అధికంగా విద్యుత్ సమస్యలు చెలరేగుతుండడంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యుత్ సమస్యలకు అధికమించేందుకు అధికారులు లక్షలలో ఖర్చు చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. విద్యుత్ లైన్లు కింద ఉండే చెట్లను తొలగించడం పరిపాటిగా ఉంది. అయినప్పటికీ ఎటువంటి సమస్య వచ్చిన క్షేత్రస్థాయిలో లైన్ ఇన్స్పెక్టర్ స్పందించాలి కానీ అలంపూర్ మండలం పరిధిలోని ఉన్న మండల విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్ ఇక్కడ విధులు నిర్వహించకపోవడం గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం అతను ఆడిందే ఆట పాడిందే పాటగా విధులకు రాకుండా జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతిరోజు తన వ్యాపారాన్ని నిర్వహిస్తూ ఉన్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే మండల స్థాయి లైన్ ఇన్స్పెక్టర్ వెళ్లి అక్కడ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అతనిపై ఉన్న అతనికి పట్టనట్లు వ్యవహరిస్తూ విధులకు రాకపోవడం శోచనీయంగా మారింది. అటువంటి బాధ్యత కలిగిన మండల లైన్ ఇన్స్పెక్టర్ మండలంలో విద్యుత్ సమస్యలపై బాధ్యత రహితంగా విధులు నిర్వహించడం ప్రజలకు గ్రామాలలో ఇబ్బందిగా మారింది. ఆ మండల విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పై ఒకసారి పరిశీలిద్దాం....

**- విధులకు రావడంలో నిర్లక్ష్యం ఎందుకు? :** ఆలంపూర్ మండలంలో మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులకు రాకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు గత రెండు సంవత్సరాల క్రితం ఇతను అల్లంపూర్ మండలానికి బదిలీపై వచ్చారు కానీ అప్పటినుండి ఇతను విధులకు రాకుండా అడప దడపతో తాను ఆడింది ఆట పాడింది పాటగా విధులు నిర్వర్తిస్తూ అతనిని, పై అధికారులు కాపాడుతున్నారని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఉండి అతను చేస్తున్న వ్యాపారాలను మాత్రం మూడు పూవులు ఆరు కాయలుగా కాపాడుకుంటూ విధులు నిర్వహించాల్సిన అలంపూర్ మండలంలోని ఎందుకు విధులు నిర్వహించడం లేదని గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రజలకు రైతులకు ఇబ్బందులు కలుగుతున్న ఆ మండల లైన్ ఇన్స్పెక్టర్ కనబడటం లేదని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి మండల లైన్ ఇన్స్పెక్టర్ గా ఉన్న అతను రైతులతో సంబంధాలు పెట్టుకోవాలి కానీ గ్రామాలలో రైతులు ప్రజలు ఎవరో మేము ఇంతవరకు చూడలేదని ఆ మండల లైన్ ఇన్స్పెక్టర్ పై ఆరోపణలు దండిగా వస్తున్నాయి. ఇతను ప్రతినెల లక్షల రూపాయలలో జీతాలు తీసుకుంటున్నారని మండల స్థాయి అధికారి ,తాలూకా స్థాయి అధికారి, జిల్లా స్థాయి అధికారి, ఇతనిపై ఎందుకు కపట ప్రేమ చూపిస్తున్నారు విధులకు రాని వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ప్రతిరోజు విధులకు వస్తున్నట్లు హాజరు వేస్తున్నారని ప్రతి నెల జీతాలు అతనికి ఇప్పించడం జరుగుతుందని పై స్థాయి అధికారులపై గ్రామాలలో ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని ఇతనిని జిల్లా కేంద్రంలో తన వ్యాపారం చేసుకుంటూ ఇక్కడ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం చాలా విడ్డూరమని మండల స్థాయి అధికారులు గ్రామాలలో ఉన్న సమస్యలను బాధ్యత ఉన్న అతనిపై ఎందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని జిల్లా అధికారులపై ప్రజలు రైతులు చర్చించుకుంటున్నారు.

**- విద్యుత్తు మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యమా? :** గత రెండు సంవత్సరాల నుండి విధులు నిర్వహించాల్సిన ఓ మండల విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తూ విధులకు రాకుండా ప్రతినెల లక్షల రూపాయలు జీతం తీసుకుంటూ ఉన్న మండల లైన్ ఇన్స్పెక్టర్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు. విధులకు రాణి మండల లైన్ ఇన్స్పెక్టర్కు ప్రతిరోజు విధులకు వస్తున్నాడని అధికారులు ఎందుకు హాజరు చూపిస్తున్నారని అధికారులపై రైతులు మండిపడుతున్నారు. గ్రామాలలో రైతుల సమస్యలపై స్పందించాల్సిన మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులకు రాకుండా ఎందుకు సమస్యలపై కనికరం చూపడం లేదని ఒకవేళ గ్రామాలలో పర్యటించి రైతులతో సంబంధాలు ఆ మండల లైన్ ఇన్స్పెక్టర్ ఏర్పాటు చేసుకున్నట్లు అయితే రైతులతో సంబంధాలు ఉండాలి కానీ సంబంధిత మండల లైన్ ఇన్స్పెక్టర్ ఎవరు మాకు తెలియదు అతను ఇంతవరకు మేము చూడలేదని రైతులు నేరుగా ఆరోపిస్తున్నారు. మండల, తాలూకా, జిల్లా స్థాయి, అధికారులు విధులకు రాని వ్యక్తిపై ఎందుకు విధులకు వస్తున్నాడు అని అతనిని కాపాడుతున్నారు అర్థం కావడం లేదని జిల్లా మండల తాలూకా స్థాయి అధికారుల పై ప్రజలు మండిపడుతున్నారు.

**- మండల లైన్ ఇన్స్పెక్టర్ ఎవరు ఇంతవరకు చూడలేదు ...** రైతు శేఖర్ క్యాతూర్ గ్రామం : అలంపూర్ మండల లైన్ ఇన్స్పెక్టర్ ఎవరో మేము ఇంతవరకు చూడలేదు అతను రైతుల దగ్గరకు వచ్చి సమస్యలను అడిగింది లేదు విద్యుత్ అధికారులు విధులు నిర్వహించని అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అధికారులు విధులకు రాని వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

- ఆ **ఉద్యోగిని ఇంతవరకు చూడలేదు...** అంజి బుక్కాపురం రైతు : మండల లైన్ ఇన్స్పెక్టర్ అతను ఎవరో నేను ఇంతవరకు చూడలేదు గతంలో మండల లైన్ ఇన్స్పెక్టర్ అధికారులు గ్రామాలలో పర్యటించి రైతుల సమస్యలు ప్రజల సమస్యలు తెలుసుకునేవారు కానీ ఇతను ఎవరో రెండు సంవత్సరాల నుండి నేను చూడనే లేదు అధికారులు విధులకు రాని వ్యక్తిని వస్తున్నట్లు ఎందుకు చూయిస్తున్నారో అర్థం అవడం లేదు.

**- విధులకు వస్తున్నాడని ఏఈ నివేదిక ఇస్తున్నాడు...** ఏడి చిన్న మక్బూల్ : ప్రతిరోజు ఆ మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులకు వస్తున్నాడని మండల స్థాయి అధికారి ఏఈ ప్రతినెల నాకు రిపోర్టు ఇస్తున్నాడు గతంలో కూడా ఆ మండల లైన్ ఇన్స్పెక్టర్ విధులు సక్రమంగా చేస్తలేరని అతనిపై చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం అతను విధులకు ఎందుకు వస్తలేదని సంబంధిత ఏఈని అడిగి తెలుసుకుంటా.

**- విధులకు వస్తున్నాడు...** మండల స్థాయి విద్యుత్ ఏఈ : ప్రతిరోజు అతను విధులకు వస్తున్నాడు నేను గ్రామాలలో పర్యటిస్తున్నాను ప్రత్యక్షంగా నేను గ్రామాలలో రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాను రైతులు ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తెస్తున్నారు.

## దేవరకద్ర లో సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ను సందర్శించిన జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు జి.గంగాధర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నాడు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో. మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమునూ సందర్శించడం జరిగింది. ఇందులో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ జి.గంగాధర్ అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గం అధ్యక్షులు జి.సత్యనారాయణ సాగర్ మరియు అసెంబ్లి ప్రధాన కార్యదర్శి కొండన. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ డి.రంజిత్ కుమార్ సందర్శించడం జరిగింది. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులను మెనూ ప్రకారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారా లేదా వసతులు ఎలా ఉన్నాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేడు దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే విధంగా నేడు సోమవారం కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు కావున మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటామని వారు తెలిపారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** ఇటీవల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శంషుద్దీన్ ను ఆదివారం మండలంలోని సిర్సనగండ్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, రమేష్ రెడ్డి, సిద్ధార్థరెడ్డి, చెన్నయ్య, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల...చలో నాగర్ కర్నూల్ ఆత్మగౌరవ సభ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం నుండి హలో మాల...చలో నాగర్ కర్నూల్ ఆత్మగౌరవ సభకు తరలి వెళ్ళిన జాతీయ మాలల ఐక్యవేదిక మిడ్జిల్ మండలం అధ్యక్షుడు పట్నం బంగారు,సీనియర్ నాయకులు పెరమళ్ళ జంగయ్య,సీనియర్ నాయకులు నందం,రామస్వామి, రామకృష్ణ, శివకృష్ణ, సాయి, శివ, చెన్నయ్య, దయాకర్, నాగయ్య, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక డి.ఏ ప్రకటన పట్ల అసంతృప్తి

### ప్రభుత్వం పునరాలోచన చేయాలి. తపస్ నాయకులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఐదు వాయిదాల కరువు భత్యం డిఎ పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం తపస్ నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెర్ కృష్ణారెడ్డి,నర్సింహ ఒక ప్రకటనలో అసంతృప్తి, వ్యక్తం చేశారు. తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించాల్సి వచ్చిందన్నారు. సిఎం తో చర్చల అనంతరం కనీసం రెండు డిఏలైనా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూశారనీ అన్నారు. కానీ ఒక్క వాయిదాను మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి లో ఉన్నారనీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకొని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీసం మూడు డిఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### జడ్చర్ల మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ని సన్మానించిన కరాటే మాస్టర్, విద్యార్థులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్చర్ల మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ని మిడ్జిల్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం కరాటే పిల్లలతో సన్మానించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్తితులల్లో ఆడపిల్లలు ఆత్మవిశ్వసంగా ఉండాలంటే కరాటే నేర్చుకోవాలి అప్పుడే అమ్మాయిలు ధైర్యంగా ఉండగలరు అన్నారు . తప్పకుండా అందరూ చిన్ననాటి నుండి కరాటే నేర్చుకోవాలి శారీరకంగా ,మానసికంగా బాగుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు అల్వాల్ రెడ్డి, విజయ్ కుమార్, రవి, రాము, ఎండి జహీర్ సన్మాన కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### దేవరకద్ర లో నేడు రైతు వేదికలో లీగల్ చట్టాలపై అవగాహన సదస్సు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేడు రైతు వేదిక, దేవరకద్ర నందు వ్యవసాయ రంగానికి సంబంధించిన లీగల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఉంటుందని, ఈ.కార్యక్రమానికి జిల్లా జడ్జి.మరియు సంబంధిత.న్యాయవాదులు.ఇకార్యక్రమంలో పాల్గొంటారు అని కావున ఇట్టి కార్యక్రమానికి మండలంలోని రైతు సోదరులందరూ పాల్గొని వారికున్న సందేహాలను నివృత్తి చేసుకోగలరనీ మండల వ్యవసాయ అధికారి, రాజేంద్ర అగర్వాల్ అన్నారు.

## ఉమ్మడి జిల్లా న్యూ వుషు అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ న్యూ వుషు అసోసియేషన్ ఏర్పాటు ఆదివారం మహబూబ్నగర్లోని మినీ స్టేడియంలో నిర్వహించారు. న్యూ ఉషు అసోసియేషన్ జర్నల్ బాడీ మీటింగ్ లో మహబూబ్నగర్ జిల్లా అసోసియేషన్ ఏర్పడినది ఈ అసోసియేషన్లో హైదరాబాద్ ఉషు అసోసియేషన్ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ అండ్ అబ్జర్వర్ మహమ్మద్ ఇమ్రాన్ మరియు ఊషు అసోసియేషన్ తెలంగాణ హైదరాబాద్ నుండి ట్రెజరర్ ఎస్ పరమేష్ మరియు మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా బాలరాజు ,వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ గెస్ట్ గా చిన్న వీరయ్య, వుషూ కమిటీ సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకోబడినది ఊషు ప్రెసిడెంట్ గా ఎండి జాంగిర్ పాషా ఖాద్రి జనరల్ సెక్రటరీగా ఎండి వాజిద్ అలీ ట్రెజరర్ గా ఉమర్ బిన్ సాలం ఉపాధ్యక్షులుగా కనకం యాదవ్ ,అబ్దుల్ నబీ , ఎండి ఇస్మాయిల్, జి కృష్ణయ్య ,జాయింట్ సెక్రెటరీ కేశవ్ గౌడ్ , నాగరాజు, గోపాల్ సయ్యద్ ఖలీల్ , సురేందర్, ఎండి అర్ఫత్ , ఎగ్జిక్యూటివ్గా మెంబెర్స్ ఎర్రోళ్ల వెంకటస్వామి, శివకుమార్, వెంకటేష్, మోసిన్ ,హర్ష ,జమీల్ లను ఎన్నుకొన్నారు . జిల్లాలో ఈ గేముని విస్తరింప చేయాలని తెలిపారు. రాష్ట్ర తరఫున ఉషు జాయిన్ సెక్రెటరీ మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లాకు ఊసులో విద్యార్థిని విద్యార్థులకు మహబూబ్నగర్ నుండి అంతర్జాతీయ స్థాయి లెవల్లో ఊషూ శిక్షణ ఇద్దాం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి తమతో అయిన సహాయం ఎల్లప్పుడూ చేస్తానని చెప్పగా మరియు మహబూబ్నగర్ ఒలంపిక్ అసోసియేషన్ తరఫున అబ్జర్వర్ బాలరాజు సార్ మాట్లాడుతూ ఈ విధంగా చెప్పారు .ఊషూ అసోసియేషన్ పట్ల మన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నుండి క్రీడకి తగినంత సహాయం అన్నివేళల్లో చేస్తామని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా సెక్రెటరీ మాట్లాడుతూ, ఏర్పడినటువంటి మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ న్యూ ఊసు అసోసియేషన్ కమిటీ సభ్యులతో సహా జిల్లా జిల్లావ్యాప్తంగా ఈ ఒక్క ఊసు మార్షల్ట్స్ ని డెవలప్మెంట్ చేస్తానని చెప్పారు దీనికి తోడుగా ఊసు జిల్లా ప్రెసిడెంట్ అయినటువంటి జహంగీర్ పాషా ఖాద్రి అన్ని వేళలో ఊషుకు తగినంత తోడు పడతానని హామీ ఇచ్చారు.

## మున్సిపాలిటీగా మారనున్న బాలానగర్..?

**- సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. - సానుకూలంగా స్పందించిన సీఎం..!**

**- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ ను మున్సిపాలిటీగా మార్చేందుకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఈ విషయంపై బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి హర్షం చేశారు , ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బాలానగర్ కు మున్సిపాలిటీ కావడానికి కావాల్సిన అర్హతలు అన్ని ఉన్నాయని, బాలానగర్ కు కొన్ని గ్రామాలను యాడ్ చేసి మున్సిపాలిటీగా చేయాలని విన్నవించినట్లు మీడియాకు తెలిపారు. అలాగే జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని విన్నవించినట్లు వివరించారు. బాలానగర్, నందారం, గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కొల్లూరు, జడ్చర్ల రూరల్ నీ మండలాలుగా ఏర్పాటు చేయండని కోరినట్లు తెలిపారు. జడ్చర్ల మండలంలోని జడ్చర్ల రూరల్ నీ మండల్ గా ఏర్పాటు చేయాలని కోరారు. సీఎం ను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళు
తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు. ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయంగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.

## భూ కబ్జాల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి రుణమాఫీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది...

**- పదేళ్ల పాలనలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయని బిఆర్ఎస్ రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తుంది..**

**- నెల రోజుల్లో అన్నదాతలందరికీ రుణమాఫీ చేస్తామన్న ఎమ్మెల్యే..**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ కబ్జాల నిరంజన్ రెడ్డికి రుణమాఫీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని గతంలో వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తి నియోజకవర్గానికి ఏమి ఒరగబెట్టారో ప్రజలకు చెప్పాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ప్రశ్నించారు .. ఆదివారం నంది హిల్స్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణానది కబ్జాపై జోగులాంబ ఆలయం సాక్షిగా చర్చకు వస్తావా అని ఆయన సవాలు విసిరారు.. వనపర్తి కొత్త బస్టాండ్ సమీపంలోని రాజు గారి స్థలంలో నీ ప్రమేయం లేదంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ మీద ఒట్టు వేసి చెప్తావా అని అలాగే పెబ్బేరు సంతలో నీ హస్తం లేకుంటే తడి బట్టలతో ఆలయంలోకి రాగలవా అంటూ మాజీ మంత్రికి ఎమ్మెల్యే సవాలు విసిరారు అన్నదాతలకు అధైర్యం వద్దునెల రోజుల్లో అందరికీ రుణమాఫీ పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీ చేయని బీ ర్ స్ నేడు రుణమాఫీ పై ముసలి కన్నీరుమాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరు. చేయని రుణమాఫీపై నిరసన చేయడం సిగ్గుచేటు అభివృద్ధి పై చర్చకు సిద్ధం పదేళ్ల బి ర్ స్ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని బి ఆర్ ఎస్ నాయకులు కొందరు నేడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు చేపట్టడం ఆస్యాస్పదమని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే మాట్లాడారు అభివృద్ధి అంటూ 7 లక్షల 12 వేల కోట్ల అప్పు చేసిజేబులునింపుకున్నారని... %దీతీం% పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు జిల్లాల అభివృద్ధి ప్రాతిపతగిన అన్ని జిల్లాలలోనూ అభివృద్ధి జరిగిందని అదేవిధంగా వనపర్తి జిల్లాలోనూ ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలలో నెలకొల్పబడ్డాయని అంతమాత్రాన అభివృద్ధి మేమే చేశాం అనడం నిద్దరమని ఎమ్మెల్యే విమర్శించారు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మింపబడిన రిజర్వాయర్లు ప్రధాన కాలువలకు చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే అభివృద్ధి చేశామనడం గమనార్హం అన్నారు పాలమూరు ఎత్తిపోతల నుంచి వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరానికైనా నీరు అందుతుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు పెబ్బేరు సంతస్థలంలో మీరు అవకాతవకలు చేయకుంటే అదే వేణుగోపాల స్వామి ఆలయంలోకి తడిబట్టలతో రావాలని అందుకు నేను సిద్ధమని ఎమ్మెల్యే సవాలు విసిరారు అదేవిధంగా వనపర్తి బస్టాండ్ సమీపంలోని రాజా గారి స్థలంలోనూ కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరికి రావాలని ఆయన మరో మారు సవాల్ చేశారు మీరు చేసిన అభివృద్ధి మాటున అవినీతిపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సూటిగా విసిరారు కృష్ణానది కబ్జపై జోగులాంబ ఆలయానికి వస్తానని ధైర్యముంటే అమ్మవారి ఆలయంలో చర్చకు రావాలన్నారు వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తికి నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మీరు ఒరగబెట్టింది ఏంటో చెప్పాలి అన్నారు ప్రభుత్వ రాయితీలు పొందేందుకు పనివాళ్లను కూడా వదిలిపెట్టని నైజం మీదని ఘాటుగా విమర్శించారు భూ కబ్జాదారుడికి రుణమాఫీ %దీ=వా% నాయకులకి రైతు శ్రేయస్సు గురించి మాట్లాడి నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే విమర్శించారు పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ప్రభుత్వం %దీ=వా% అని ఆయన అన్నారు జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోకారి నీవు అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్ బాలు పలికారి తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు రోడ్ల విస్తరణలో ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు లేకుండానే నిర్మాణాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 18 వేల ఒక వంద మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 అక్టోబరు 2024

## ఉమ్మడి పాలమూరు జిల్లా సి డి సి డైరెక్టర్ గా నాగరాజు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన ఒక దళిత బిడ్డ ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి సి డి సి డైరెక్టర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి కొన్నూరు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. కొత్తకోటలోని బిపి ఆర్ గార్డెన్ సిడిసి డైరెక్టర్ దుంపగడల నాగరాజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొన్నూరు కాంగ్రెస్ పార్టీమాజీ ఎం పీ.టీ.సీ నారాయణ రెడ్డి మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి, సినియర్ నాయకులు బుగ్గపల్లి గోపాల్, ఎస్సీ కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పై ఫిర్యాదు చేసిన బి.ఆర్.ఎస్.పార్టీ సోషల్ మీడియా



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో పేట పోలీసు స్టేషన్ లో ఆదివారం రోజు భారత రాష్ట్ర సమితి మహబూబ్ నగర్ పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఆశా ప్రియా ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. శనివారం గాంధీ భవన్ లో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్.పార్టీ సోషల్ మీడియా వారియర్స్ లను ఇష్టం వచ్చినట్టు తిడుతూ నానా బుతులు ఇష్టం వచ్చినట్టు అనరాని మాట్లాడటం జరిగిందని బి.ఆర్.ఎస్.పార్టీ సోషల్ మీడియా విభాగం సభ్యులు నారాయణపేట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ సోషల్ మీడియా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాండిల్ ర్యాలీతో పోలీస్ అమరవీరులకు నివాళులు: ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు, విద్యార్థులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ శనివారం రాత్రి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పేట ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజాల రక్షణలో శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ సవర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాముడు, అడ్వకేట్ రఘువీర్ యాదవ్, పిటి మాస్టర్ రమణ, చంద్ర శేఖర్ లెక్చరర్, విద్యార్థులు, ప్రజలు, నారాయణపేట పోలీసులు, మొదలగువారు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి కోకో పోటీలకు గిరిజన గురుకుల విద్యార్థులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈనెల 28 నుండి 31 వరకు మహబూబ్నగర్ జిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్లో జరగబోయే 43 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ కోకో బాల బాలికల పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఒకేషనల్ మొదటి సంవత్సరం చదువుతున్న వి శ్రీకాంత్, డి అరుణ్ లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొనుటకు ఎంపికయ్యారు వీరు గత కొద్ది రోజులుగా బిజినపల్లి లో జరుగుతున్న కోకో క్యాంపులో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ క్రీడాకారులు ఎంపిక పట్ల ప్రిన్సిపల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పి ఈ టి ఆంజనేయులు హౌస్ మాస్టర్ పురుషోత్తం ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## చేపల చెరువు కాపలాకు వెళ్లి విద్యుత్ షాక్ తో మత్స్య కార్మికుడు మృతి..

**- మద్దిగట్లలో విషాదఛాయలు..**





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన వాకిటి పెద్ద మన్నెంకొండ (64) అనే మత్స్య కార్మికుడు చేపల చెరువు కాపలాకు వెళ్లి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.. వెల్టూరు గ్రామ శివారులోని బుగ్గి చెరువు లో గ్రామ మత్స్యకారులు చేపలను పెంచుతున్నారు . చేపల చెరువు దగ్గర కాపలా ఉండే వాకిటి పెద్ద మన్నెంకొండ రోజు లాగే శనివారం రాత్రి మద్దిగట్ల గ్రామంలో ఇంటిదగ్గర భోజనం ముగించుకుని చేపల చెరువు కాపలాకు వెళ్లాడు . చెరువు సమీపంలో ఉన్న వెల్టూరు గ్రామానికి చెందిన రైతు వడ్డే బాలయ్య వ్యవసాయ పొలం దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం దగ్గర విద్యుత్ వైరుకు తగిలి వాకిటి పెద్ద మన్యం కొండ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం అయినా చేపల చెరువు కాపలాకు వెళ్లిన మన్యం కొండ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు దగ్గరికి వెళ్లి చూడగా అక్కడ విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెంది ఉన్నాడు .. మృతుని కుమారుడు సురేష్ మద్దిగట్ల గ్రామస్తులకు విషయం చెప్పడంతో మద్దిగట్ల మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పుట్టమోని నారాయణ సంగం సభ్యులు అక్కడికి వెళ్లి చూసి మత్స్యశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య వెంకటమ్మ ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నాడు మృతుని కుమారుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పేదరికంలో రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న మత్స్య కార్మికుడు పెద్ద మన్నెంకొండ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మద్దిగట్ల మత్స్య సహకార సంఘం నాయకులు ప్రభుత్వాన్ని. ఎమ్మెల్యే మెగారెడ్డిని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్త..

**- రూ : 5 వేల ఆర్థిక సాయం అందజేసిన అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అడ్డకల్ మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త హరిజన్ ఎర్రజమ్మని చంద్రయ్య రెండు రోజుల క్రితం బైకుపై కొత్తకోట నుంచి గ్రామానికి వస్తుండగా వెల్టూరు సమీపంలోని 400 కె వి సబ్ స్టేషన్ దగ్గర బైక్ అదుపుతప్పి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు ఈ ప్రమాదంలో చంద్రయ్య కు స్వల్ప గాయాలయ్యాయి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న అడ్డాకుల మాజీ జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి ఆదివారం కార్యకర్తలను చంద్రయ్య ఇంటికి పంపి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఐదువేల రూపాయల ఆర్థిక కార్యకర్తల ద్వారా బాధితులకు అందజేశారు ఫోన్ లో ధైర్యం చెప్పారు ఇంటి దగ్గరే రెస్ట్ తీసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుని వారికి ఏ ఆపతి వచ్చినా దగ్గరుండి కుటుంబ సభ్యుని మాదిరిగా రక్షించుకుంటానని రాజశేఖర్ రెడ్డి తెలిపారు గ్రామ బిఆర్ఎస్ నాయ మాజీ ఎంపీపీ దయాకర్,శ్రీధర్ యాదవ్,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ నర్సింహ ఎంపీటీసీ గణేష్, గురు భాస్కర్ రెడ్డి,వంకని ఆంజనేయులు, వెంకటేష్, గడ్డి బలరాం, కోటయ్య, అంజి, కురుమూర్తి, ప్రభాకర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాల తయారీకి ప్రత్యేక పూజలు

**- శ్రీ కురుమూర్తి స్వామి కి సమర్పించే పట్టు వస్త్రాల ప్రారంభం.**



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేనేత కార్మికులు సమర్పించే పట్టు వస్త్రాల తయారీకి ఆదివారం అమరచింత మున్సిపాలిటీ లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ప్రాంగణంలో పద్మశాలి కులస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీ కురుమూర్తి స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించే సాంప్రదాయంలో భాగంగా చేనేత కార్మికులందరూ భాగస్వాములై ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను తయారుచేసి స్వామివారికి నవంబర్ 7న జరిగే కురుమూర్తి స్వామి అలంకరణ ఉత్సవం నాడు సమర్పించనున్నారు. పట్టు వస్త్రాల తయారీకి చేనేత కార్మికులు స్టాండు మగ్గమును ఏర్పాటు చేసిన పట్టు వస్త్రాల మగ్గం కు చేనేత కార్మికులు పవిడాకుల కురుమన్న దంపతులు పూజలను నిర్వహించారు. పట్టు వస్త్రాల తయారీ ప్రారంభమునకు ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఎస్. స్వర్ణ సుధాకర్ రెడ్డి హాజరై పూజలలో పాల్గొన్నారు. శ్రీ కురుమూర్తి స్వామికి సమర్పించే పట్టు వస్త్రాల తయారీలో భాగంగా ప్రతిరోజు చేనేత కార్మికులు ఉపవాస దీక్షలతో ఉండి పట్టు వస్త్రాలను తయారుచేస్తారు. మొదటి రోజున పారుపల్లి శ్రీనివాసులు, ఒగ్గు రవి లు మొగ్గంపై కూర్చుని పట్టు వస్త్రాల తయారీకై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు దేవరకొండ లక్ష్మన్న, పారుపల్లి చింతన్న, మహంకాల చంద్రమోహన్, ఖ్యామ శ్రీనివాసులు, చేనేత కార్మికులు యాదగిరి వీరన్న, ఒగ్గు రామలింగం, తిరుమల వెంకటేష్, నరాల నారాయణ, దేవరకొండ మోహన్, మాగనూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వారం రోజులపాటు మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున అక్కడి ఎన్నికల ఇన్చార్జిగా వెళ్లిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వనపర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పలు శుభకార్యాలకు హాజరయ్యారు. మొదటగా పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన రాజ వర్ధన్ రెడ్డి, అరుణ దంపతులకు కూతురు శ్రావణి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సూర్యవంశం రాఘవేందర్ కూతురు బాల వనిలా పుట్టు చీర కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కొత్తకోట పట్టణంలోని మరో ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరై దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నర్వ మండల నూతన అధ్యక్షులు పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి.....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో నర్వ గ్రామ అధ్యక్షులు పోతిరెడ్డి శరత్ రెడ్డి అధ్యక్షతన, నారాయణపేట జిల్లా మున్నూరు కాపు కన్వీనర్ బండి శివరాం రెడ్డి, కో కన్వీనర్ రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నర్వ మండల మున్నూరు కాపు సంఘం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా సీసీ కుంట ఎస్సై రాయచూరు శేఖర్ పాల్గొన్నారు. నూతన నర్వ మండల అధ్యక్షుడు గా పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి నర్వ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి సంజీవ రెడ్డి కొత్తపల్లి. గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కల్వాల్, పేట వెంకట్ రెడ్డి యాంకి . ఉపాధ్యక్షులు రవి. బె క్కర్పల్లి, కుర్మా రెడ్డి ఎల్లంపల్లి, హన్మంత్ రెడ్డి సీపూర్, ఎరుపుల ఆనంద్ కల్వాల్. సహకార్యదర్శి పోతిరెడ్డి జనార్దన్ రెడ్డి, నర్సింహ్మ రెడ్డి రాంపూర్, రాయచూరు వెంకట్ రెడ్డి యాంకి, వెంకటయ్య కొత్తపల్లి,సమన్వయ కర్త ముష్టిపల్లి మహేశ్వర్ రెడ్డి నర్వ, మీడియా సెల్ కన్వీనర్ రాయచూరు శ్రీనివాస్ రెడ్డి యాంకి, సలహాదారులు %వీ%. వెంకట్ రెడ్డి కల్వాల్, కార్యవర్గ సభ్యులు ముష్టిపల్లి రాంరెడ్డి నర్వ, చెన్నారెడ్డి శ్రీపూర్, పల్లెరాంరెడ్డి నర్వ, మధుసూదన్ రెడ్డి ఎల్లంపల్లి, రాయచూరు రామంజ రెడ్డి యాంకి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన నర్వ మండల అధ్యక్షుడు పోతిరెడ్డి హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తొర్పడుతమని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం పెద్దలు కుర్మారెడ్డి,చుక్క చిన్న ఆశీరెడ్డి,వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, రంఘారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని రామచంద్రపూరం గ్రామానికి చెందిన జంతుక సైదులు ఆదివారం ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సైదులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదర్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం రూ. 10 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన స్నేహితులు
## బిమృతుని కుటుంబానికి 35 వేల ఆర్థిక సహాయం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రపంచంలో తల్లి తండ్రి గురువుల తర్వాత కష్టాలు నష్టాలు బాధలు చెప్పుకునే వారు స్నేహితులు. నిజంగా అలాంటి స్నేహితులు ఉండటం అదృష్టం. ఇలాంటి సంఘటన ఒకటి ఇక్కడ నారాయణపేట మండలం తిరుమలపూర్ గ్రామంలో జరిగింది. తమ స్నేహితుడు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆ కుటుంబం తీవ్ర బాధ కష్టాలతో ఉన్నప్పుడు కుటుంబ బంధువులు సభ్యులు ఎవరు రాకున్నా. మేమున్నామంటూ స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు ఆ గొప్ప స్నేహితులు. పేరు కావాలి అనిల్. ఈమధ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. తోటి మిత్రులు తమ మిత్రుడు చనిపోవడంతో అ కుటుంబం అనాధ అయ్యి ఇబ్బందులు గురవుతుందని తెలుసుకొని . మిత్రుని భార్యకు లక్ష్మికి 36వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంజినరేష్ శ్రీకాంత్ బి నరేష్ జగదీష్ అంజి శ్రీశైలం నరేష్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల బతుకుదెరువు అస్తవ్యస్తం...



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో మత్స్యకారుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. నర్వ మండల పరిధిలోని సీపూర్ గ్రామంలో జాలరుల అవస్త విశమంగా మారింది, బ్రతుకుజీవుడా అంటూ 70,000/- రూపాయలు పెట్టి కొర్రమట్టలు తెచ్చి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో విడిచిపెట్టారు. వర్షాలకు చెరువు పూర్తిగా నిండిన కూడా ఫలితంలేకపోయింది. చెరువుకు అలుగులేక అకాల వర్షాలకు నిండుకుండల ఉన్న చెరువు పూర్తిగా ఖాళీ అయిపోయింది. చెరువు నీటిని సంరక్షించే నీరటి వాళ్ళు ఉన్న ప్రయోజనం లేకపోయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తూములు రాత్రి వేళలో తూములు తెరుస్తారని, తూములు కూడా సరిగలేవని వాపోయారు. నీటిని అదుపుచేయలేక పోవడం వల్ల చెరువు ఖాళీఅయిపోయి చిన్న చిన్న చేపలు చనిపోతున్నాయని అన్నారు. సొంత డబ్బులు పెటి చేపలు కొని తెచ్చిన నీరు లేక చేపలు చనిపోతునాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మత్స్యకారులను అడుకోవాలని తెలుగు బుగన్న, మలయ్య, శివ, వెంకటేష్, మూర్తి, తిప్పన్న కోరారు.

## గురుదత్త ఈ ఎన్ టీ ఆసుపత్రిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం చింత అమృత నూతనంగా ఏర్పాటు చేసిన ఈఎన్‌టి ఆస్పత్రిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివ రెడ్డి ప్రారంబించారునారాయణపేట జిల్లా ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అయిన పట్టణంలో వైద్యరంగంలో ఈ ఎన్ టి ఆస్పత్రి లేక ప్రజలు ఇబ్బందులు పడటాన్ని గమనించి కొడుకును ప్రోత్సహించిన వైద్య శాఖ ఉద్యోగి చింత జయ ప్రకాష్ ను అభినందించారు. డాక్టర్ చింత అమృత్ సేవకు ముందుకు వచ్చి ఇక్కడ క్లినిక్ కు ఏర్పాటు చేయడం ఏంతో అభినందనియం అన్నారు. ఈ సేవలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిటిం మాదవ రెడ్డి ,మిత్ర మండలి సభ్యులు సిద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సి పి ఎస్ రద్దు తథ్యం

### - పి ఆర్ టి యూ టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ( సి పి ఎస్ ) త్వరలో రద్దు కావడం తథ్యమని పి ఆర్ టి యూ టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీ పాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గా వి.బుచ్చా రెడ్డి ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి. మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్ లోని పి ఆర్ టి యూ భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీ పాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా మండల,జిల్లా, రాష్ట్ర నేతలతో నిర్వహించిన సమావేశంలో శ్రీ పాల్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ ,ఉపాధ్యాయుల సంక్షేమానికి విఘాతంగా ఉన్న సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామని అన్నారు. ఈ విషయంగా సానుకూలంగా ఉన్న ప్రభుత్వం త్వరలో సి పి ఎస్ ను రద్దు చేస్తూ, ఓ పి ఎస్ ను అమలు చేసేందుకు సంసిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల పెండింగ్ బకాయిలను త్వరితగతిన మంజూరయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి నట్లు తెలిపారు. పి ఆర్ టి యూ టి ఎస్ ను మరింతగా బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన బుచ్చా రెడ్డి చేత ప్రమాణస్వీకారం చేయించి అభినందించారు. కాగా జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డిలు సంఘ పటిష్టతకు చేస్తున్న కృషిని శ్రీ పాల్ రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ రంగా రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోపాల్ నాయక్, తిమ్మా రెడ్డి, అశ్విని చంద్ర శేఖర్, రాజ శేఖర్ గౌడ్, ఎల్లయ్య, శ్రీహరి, వివిధ మండలాల బాధ్యులు అత్తర్ అహ్మద్, గోపి కాంత్, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పురెందర్ రెడ్డి, శ్రీ కాంత్, రాఘవేందర్,యాదయ్య, స్వామి,సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం.



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఆదివారం మహబూబ్ నగర్ లోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీ,శ్రీ శివ మార్కండేయ దేవాలయం నందులి ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా అధ్యక్షులు కెంచె సుభాష్ చంద్ర తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, నీట్ ప్రవేశ పరీక్షలో, ఇంకా ఉన్నత విద్యలలో అత్యధిక మార్కులతో రాణించిన బాలబాలికలకు ఎన్నుకొని వారికి నగదు పారితోషికం, సర్టిఫికెట్ మరియు మేమెంటో లను అందజేశారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన ఉద్యోగులకు, ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు మరియు పదవీ విరమణ చేసిన విశ్రాంత పద్మశాలి ఉద్యోగస్తులకు, జిల్లాలోని వివిధ హోదాల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులకు శాలువా కప్పి మెమెంటో ద్వారా సన్మానించడం జరిగింది. అనంతరం వనభోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు , సంఘం రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు గత కొన్ని సంవత్సరాల నుండి పద్మశాలి ఉద్యోగుల సంఘం నుండి అందజేయడం జరుగుతుందని, పేద విద్యార్థులలో ప్రతిభావంతులకు, పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయ సహకారాలు, పేద పద్మశాలీలకు వైద్య పరంగా కూడా తదితర వంటి అంశాలు అధిక మొత్తంలో ఆర్థికంగానూ చేయూతను కూడా అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు , ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు వివిధ ప్రదేశాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మెరుగు శ్రీనివాసులు ప్రిన్సిపాల్, సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కడవేరు లక్ష్మీపతి, జిల్లా ఇంచార్జి దేవులపల్లి రాజేశ్వర్, బాల రాజ్ రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, నాయకులు దేవాలయ కమిటీ మెంబర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కెంచె సుభాష్ చంద్ర, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి శ్రీనివాస్, మిగతా కార్యవర్గ సభ్యులు మరియు పద్మశాలి సంఘ ప్రతినిధులు పానుగంటి బాలరాజు, దాసు వెంకటేష్, పాల్లటి బాలరాజు, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్, సత్యనారాయణ, బిజ్జ శంకర్ తదితరులు హాజరయ్యారు.

## సిరి పెరల్ వడ్ల సీడ్స్ ద్వారా అధిక దిగుబడులు

### - 20 సంవత్సరాల నుంచి నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం
### - ఆర్ ఎం. అమర్నాథ్ రెడ్డి



**కోయిలకొండ మెజర్ న్యూస్ :** మండలంలో ఉన్న రైతులు సిరి పెరల్ వడ్ల సీడ్స్ విత్తనాల ద్వారా అధిక దిగుబడిలు సాధించవచ్చని ఆ సంస్థ ఆర్ ఎం అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అంకిల్ల గ్రామంలో ఏర్పాటుచేసిన రైతు ప్రదర్శన క్షేత్రంలో ఆయన మాట్లాడారు. అగ్రో రైతు సేవా కేంద్రం మరికల్ వారి ఆధ్వర్యంలో ఈ రైతు ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జరిగిందన్నారు. అంకిళ్ల గ్రామానికి చెందిన రఘునాథ రెడ్డి రైతు పొలంలో వివిధ గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మేము ఇచ్చే వడ్ల విత్తనాలకు తెగుళ్లు రాకుండా తట్టుకునే శక్తి ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో ఉన్న రైతులందరూ సిరి సీడ్స్ ను సద్వినియోగపరచుకొని అధిక దిగుబడులను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుబ్బారాయుడు. డిస్ట్రిబ్యూటర్. విష్ణువర్ధన్ రెడ్డి. అంకిళ్ల గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి. రైతులు. రాజశేఖర్ రెడ్డి. రఘునాథ్ రెడ్డి. సురేందర్ రెడ్డి .దామోదర్ రెడ్డి. చెన్నప్ప. మోహన్ రెడ్డి. భీమ్ రెడ్డి. చెన్న రెడ్డి రామకృష్ణారెడ్డి. సాయిబు అన్న. నందు. రవి నాయక్ . గోవిందు యాదవ్. ఉషన్నప్ప. చెన్నయ్య. తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లో రైతంగా నిరసన సదస్సును విజయవంతం చేయాలి, గట్టు యాదవ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీకార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. పార్టీ పట్ల పలు విషయాల గురించి చర్చించారు. ఈ సమావేశం లో ముఖ్యంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు, నిరంజన్ రెడ్డిల పిలుపుమేరకు ని , వనపర్తి జిల్లాలో త్వరలో జరగబోయే రైతంగా నిరసన సదస్సుకు మండలంలోని రైతులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని చర్చ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట ఏడాదికి 15వేలు, 2లక్షల రూపాయలు రుణమాఫీ ఇస్తామని రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు, ఇచ్చిన మాట 15వేలు కాదు కదా 10వేలు కూడా ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నాడంటూ ఆయన విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పెట్టుబడుల కోసం ఎకరాకు 5వేల చొప్పున ఏట పదివేల సాయం చేసింది కానీ, ఇప్పుడున్న ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడుల సహాయం చేయకుండా కాలయాపన చేస్తుందని, రైతులంతా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. 2 లక్షల రుణమాఫీ కూడా ఎన్నో రకాల కొర్రిలు పెట్టి రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వకుండా తిప్పలు పెడుతున్నారు. అందుకు వనపర్తి జిల్లాలో రేపు జరగబోయే రైతు నిరసన దీక్షలో మాజీ మంత్రి హరీష్ రావు, నిరంజన్ రెడ్డిల పిలుపుమేరకు వారికి మద్దతుగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ జడ్పిటిసి భీమయ్య ,శివరాం రెడ్డి, దొడ్ల రాములు, ఎంపిటిసి కురుమతి రెడ్డి, రామచంద్రయ్య, కృష్ణ, కురుమయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 అక్టోబరు 2024

## మాలల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి తరలి వెళ్లిన మాల మహానాడు నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణం నుండి తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో జరిగే మాలల ఆత్మగౌరవ సభా కార్యక్రమానికి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా దళితులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి.జనాభా దామాషా లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని కోరారు.అంతేకాకుండా భవిష్యత్ లో రాజ్యాధికారం కొరకు ఎస్సీ,ఎస్టి, బిసిలంతా ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాల మల్లికార్జున తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షుడు మాల శివరాజ్,సిందనూర్ సర్పంచ్ నరసింహులు,ట్రాక్టర్ మాల నాగరాజు,గునల్ నర్సింహులు,సురేష్ కుమార్,రంగన్న,మల్లేష్ నాగరాజు,ఆటో పరమేష్,శ్రీకాంత్, మున్సిపల్ కృష్ణ,నెహ్రూ, కర్ణ,దేవేంద్ర, నగలదిన్నే వీరేశ్, బాలు, ఆటో వీరేశ్, మునిస్వామి, మహేంద్ర, చంటి, రాజు, పరుష,గణేష్ కిషోర్, బొరవెల్లి రవి,శివ,రామకృష్ణ, జల్లపురం రవి,తిరుమల్,లింగపురం లింగడు,బోయలగుడ్డం తిమ్మప్ప, టీటీ దొడ్డి బజారి,ఆలూరు రమేష్ తదితరులు ఉన్నారు.

## అంధుల పాఠశాలలో ఘనంగా జన్మదిన వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల మాజీ వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి కుమారుడు ఖగనాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అంధుల పాఠశాలలోని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అంధ విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కేక్ కటింగ్ అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో అంధుల పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు,యువకులు, అంధుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి యొక్క జన్మదిన వేడుకలను అమరచింత మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సీతా దయాకర్ రెడ్డి హాజరై కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరూ తన పుట్టినరోజు సందర్భంగా ఆదరాభిమానాలు చూపిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా తను నిలబడతానని హామీ ఇచ్చారు. అనంతరం పుట్టినరోజు ను పురస్కరించుకొని స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, జగదభి రామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మండల నాయకులు బుచ్చిరెడ్డి, చిన్న బాలరాజు, దుబాయ్ మైనద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, ఎస్టిడి శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, చాకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70వ సారి రక్తదానం చేసిన ధ్యానం ప్రవీణ్ కుమార్

**- తండ్రి అడుగుజాడల్లో కుమారుడు గౌతమ్ కుమార్ 2సారి రక్తదానం**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రనికి చెందిన ధ్యానం ప్రవీణ్ కుమార్ ఆదివారం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70వ సారి రక్తదానం చేశారు. ధ్యానం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తాను అని తెలిపారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలనీ అన్నారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ ధ్యానం ప్రవీణ్ కుమార్ 70 సార్లు రక్తదానం చేయడంతో పాటు తన కుమారుడు గౌతమ్ ని కూడా రక్తదానం చేపిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. సమాజంలో చాలామంది గర్భిణీ స్త్రీలు,క్యాన్సర్, తలసీమియా, డయాలసిస్ ఆపరేషన్ వంటి రకరకాల కారణాలతో రక్తం దొరకక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి ఏ రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్, అంజనేయులు,ధ్యానం ప్రవీణ్ కుమార్ ,గౌతమ్ కుమార్,రుక్మిణి పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధితోనే అచ్చంపేట నియోజకవర్గం పురోభివృద్ధి చెందుతుందని అందుకోసం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టినట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు స్వగృహంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల గూర్చి కాంగ్రెస్ నాయకులతో ఆరా తీస్తూ వివిధ శాఖల అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృపంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనాల నిర్మాణాలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడంలో భాగంగా బిటీ రోడ్ల ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్గత రహదారుల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల భవనాలకు మరమ్మతులు ప్రహరీ గోడ ఏర్పాటు, అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాల నిర్మణాలు చేపడతామన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం విద్య అభివృద్ధికై చర్యలు చేపడుతూ మౌలిక వసతుల కల్పిస్తామన్నారు.బడుగు బలహీన వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చడంలో భాగంగా ఇందిరమ్మ కమిటీల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. పలు అభివృద్ధి పథకాల అమలుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మండల కాంగ్రెస్ నాయకులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు త్రికరణ శుద్ధిగా పనిచేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతను కృషి చేయాలని సూచించారు.వివిధ శాఖల ఉన్నతాధికారులతో నవంబర్ 2న ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం అచ్చంపేట క్యాంపు కార్యాలయం (అంబేద్కర్ ప్రజా భవనం) లో ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను దశలో వారిగా పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఓ.ఏ పై దాడి సరికాదు ..

**- ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత**




**వెల్దండ. మేజర్ న్యూస్ :** ఐకెపి సంస్థలో వివోఏ గా పనిచేస్తున్న కార్మికురాలిపై దాడి చేయడం ఏమాత్రం సరికాదని ఐకెపి వి వో ఎ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత అన్నారు. వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో ఐకెపి లో విఓఏ గా పనిచేస్తున్న కొంగళ్ళ హైమావతి. పై దాడిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న వి ఓ ఏ ను శ్రీ దుర్గ సంఘం సమావేశంలో దాడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. దాడిచేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ రాష్ట్రంలో. జిల్లాలోని అన్ని గ్రామ సంఘాలలో పనిచేస్తున్న వివోఏ లు ఎక్కువగా సాయంత్రం, రాత్రి సమయాల్లోనే సంఘాలకు సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఆ సమయాల్లోనే సభ్యులకు వీలుంటుంది కాబట్టి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాంక్ లోన్లు, స్త్రీనిది లోన్లు సభ్యులకు ఇప్పించడం . వసూళ్లు చేయడం . మహిళా శక్తి ప్రోగ్రాం అన్ని కార్యక్రమాలను పై అధికారుల ఆదేశాలతో మహిళలకు చేరవేయడంలో రాత్రనకా. పగలనకా గ్రామస్థాయిలో పనిచేసేది వివోఏ లు మాత్రమే నని ఆమె అన్నారు. అటువంటి మా వివోఏలకు కనీసం భద్రత కూడా లేకుండా బిక్కు బిక్కు మంటూ బతుకుతున్నారు. అధికారులు వివోఏల సమస్యలను ఇకనైనా పరిష్కారం అయ్యేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాములు, సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి, వివోఏ ల జిల్లా కమిటీ నాయకులు చంద్రశేఖర్. రామస్వామి జంగయ్య, మండల అధ్యక్షులు జంగమ్మ, వసంత, మణిపాల్. తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలి...

**- ఈనెల 29న నిర్వహించే రైతాంగ ప్రజా నిరసన సదస్సు విజయవంతం చేద్దాం...**

**- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపు**



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** రైతులను చెప్పులతో కొడతామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో ప్రజలు. రైతాంగం బుద్ధి చెప్పాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు .ఈనెల 29న బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతాంగ ప్రజా నిరసన సదస్సు సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామములో మండల పార్టీ అధ్యక్షులు వేణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కె.సి.ఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను మించి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను నట్టేటముంచిందని అన్నారు. వంద రోజులలో ఆరు గ్యారంటీలు డిసెంబర్ 9 నాటికి పూర్తి స్థాయిలో రుణ మాఫీ అని రైతు బంధు ఇప్పుడు తీసుకుంటే 5వేలు,ఎన్నికల తర్వాత తీసుకుంటే 7500అని చెప్పి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించడం పట్ల తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు.రైతులకే రైతు భరోసా దిక్కులేదంటే రైతుకూలిలకు,కౌలు రైతులకు ఇస్తామని రైతుల ఓట్లు దండుకుని రైతులను నట్టేటముంచి వారిని హరిగోస పెడుతుందని దుయ్యబట్టారు. అంతేకాకుండా కుటుంబములో ఉన్న ప్రతి మహిళకు 2500ఇస్తామని,వృద్దులకు 4000ఫించన్ ఇస్తామని,కళ్యాణ లక్ష్మితో పాటు తొలమ్ బంగారం ఇస్తామని,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, దివ్యాంగులకు,బీడి కార్మికులకు, ఒంటరి మహిళలకు ఫించన్లు ఇస్తామని ఒకటి కాదు రెండు కాదు అలవికాని హామీలు ఇచ్చి మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతు బంధు కోసం కె.సి.ఆర్ 7500కోట్లు కేటాయిస్తే ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేసి ఆపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అంటే ఈ రాష్ట్ర బడ్జెట్ మూడింతలు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగ ప్రజా నిరసన సదస్సు ఏర్పాటు చేశామని ముఖ్య అతిథిగా టి.హరీష్ రావు మాజీ మంత్రి గారు పాల్గొంటున్నారని రైతు కార్మిక కర్షక విద్యార్థి మహిళా లోకం యువత అధికసంఖ్యలో పాల్గొని సదస్సు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ %గ్రా.ఎ.జ% సభ్యులు రఘుపతి రెడ్డి,మన్నేపు రెడ్డి, అమ్మపల్లి.శ్రీనివాస్ రెడ్డి,నాగేంద్ర యాదవ్,శేఖర్ గౌడ్,మాజీ ఎం.పి.టి.సి.లు,మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

## దేవరకద్ర లో ఘనంగా స్వయంసేవకు సంఘ కండా శతాబ్ది ఉత్సవాలు






**దేవరకద్ర మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరకద్ర పట్టణ కేంద్రంలో పురవీధుల గుండా పదసంచలన్.రూట్ మార్చ్ . నిర్వహించడం. జరిగింది. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సంఘ శతాబ్ది కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ శివ శంకర్ మాట్లాడుతూ 1925 లో విజయదశమి రోజున ప్రారంభమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ విజయదశమితో శత వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ 99 సంవత్సరాల్లో దేశంలో హిందూ సంఘటన చేస్తూ, ఈ దేశంలో ఉన్న ప్రజలలో జాతీయ భావన, దేశభక్తి భావాలను పెంపొందిస్తూ దేశంలో లక్షలాది సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సేవా భారతి జిల్లా అధ్యక్షులు కోట్ల రాందేవ్ రెడ్డి, ఖండ కార్యవాహ బాలకృష్ణ, నర్సింహులు, సురేష్, భాస్కర్, చంద్రయ్య, చెన్నారెడ్డి, ప్రశాంత్ రెడ్డి. సుధాకర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రఘువీర్. స్వయంసేవక్ సంఘ మండల ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 అక్టోబరు 2024

## అచ్చంపేట పట్టణంలోని 132 కెవి సబ్ స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే. వేసవికాలంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలి. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో 132 కేవీ సబ్ స్టేషన్ ను ఆదివారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. రానున్న యాసంగి కాలానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అచ్చంపేట డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్ 132కెవిలో సమస్యల తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ను సందర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లోక్య నాయక్ తదితరులు ఉన్నారు.

## కోయిలకొండ మండలాన్ని ముడాలో చేర్చరాదు భీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య




**కోయిలకొండ మేజర్ న్యూస్ :** జిల్లాలోని వలసలు ఎక్కువగా వెళ్లే కోయిలకొండ మండలం అలాంటి కోయిలకొండ మండలాన్ని ము డా ల్లో చేర్చరాదని భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాన్ని ము డా లో చేర్చడం వల్ల ప్రజలు చాలా నష్టపోతారని తెలిపారు. కోయిలకొండ మండలాన్ని ము డా లో చేరిస్తే గ్రామ గ్రామాల్లో ఉన్న ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ము డాలో కోయిల్ కొండ నుచేర్చవద్దని ఆయన కోరారు.

## రాము నాయక్ నుసన్మానించిన ఎమ్మెల్సీ మల్లన్న



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపుకు కృషిచేసిన తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ మెంబర్ రాము నాయక్ ను తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ నెంబర్ రాబు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ టీంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేయడం జరిగిందని తెలిపారు.కోయిలకొండ మండల మహబూబ్నగర్ జిల్లా లోనే ఉండాలని ఉద్యమాలు చేస్తూ ఆ ఉద్యమంలో విజయం సాధించి గార్లపాడు మండలం కావాలని గార్లపాడు గేటు దగ్గర గార్లపాడు చుట్టుపక్కల గ్రామాలతో ఒక జేఏసీగా ఏర్పాటు చేసి 295రోజులు రిలే నిరాహార దీక్ష చేస్తూ వారిపై కేసులు చేసిన కూడా భయపడకుండా మండల సాధనాన్ని నడిపించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ మధ్యకాలంలోనే తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపునకు తన వంతుకృషి చేసినందుకు హైదరాబాద్ శోభ స్టార్ హోటల్లో సమావేశం ఏర్పాటు చేసి సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రజిని కుమారుతో పాటు తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ 10 ఉమ్మడి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు , టీం సభ్యులు అందరమూ పాల్గొన్నామని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే వంశీకృష్ణ రాక



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు నూతనంగా నిర్మించిన 500ల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డిలు వస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ విండో డైరక్టర్లు. మాజీ జ్ఞాప్రతినిధులు, మండలంలోని రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈసందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్ తెలిపారు.

## దేశ సమగ్రతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం.. - ముఖ్య వక్త. శ్రీనివాస్ రెడ్డి..






**వెల్దండ, మేజర్ న్యూస్ :** దేశ సమగ్రతే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని. ముఖ్య వక్త. వేమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథి. రిటైర్డ్ ఆర్మీ చంద్రశేఖర్ గౌడ్. ఆర్.ఎస్.ఎస్ జిల్లా ప్రముఖ ఆంజనేయులు ప్రచార కార్యదర్శి రాము. వేణుగోపాల చారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో. రాష్ట్రీయ స్వయం సేవ లు 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోనీ ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి పురవీధుల గుంట. వందలాదిమంది. గణవేషాధారణలో పాద సంచలనం నిర్వహించారు అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య వక్త. వేమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథి. రిటైర్డ్ ఆర్మీ చంద్రశేఖర్ గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవకులకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని హిందూ బంధువులంతా సంఘటితం కోసం అభివృద్ధి కోసం స్వయం సేవకులు తన మన రూపేన నిస్వార్థంగా సమాజం కోసం సేవ చేస్తున్నారని. హిందూమతంపై పరమతస్తులు వందల సంవత్సరాల నుండి అనేక విధాలుగా దాడులు చేస్తూ హిందూ మతాన్ని నాశనం చేయాలని చూసిన. దాడులు చేసిన ఐక్యమత్యంగా హిందూ దేశాన్ని హిందూ మతాన్ని మళ్లీ నిలబెట్టాలని వారన్నారు. హిందూ దేవుళ్ళ పై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్క హిందువు. తిప్పి కొట్టాల్సిన టైం ఆసన్నమైందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు. తాళ్ల శ్రీధర్.శేఖర్ రెడ్డి. చిందం కృష్ణయ్య.కురుమ.తంబాలు. విజయేందర్ రెడ్డి. నక్కెర కంటి. శ్రీనివాసులు. పాండు. గోలి విజేందర్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. జంగయ్య యాదవ్. బాలస్వామి. విష్ణు గౌడ్. పిల్లి దేవేందర్. రమేష్ బాదేపల్లి. బడక రామకృష్ణ కురుమ. కుమార్ కురుమ. దుర్గాపురం యాదయ్య. కించ.కుమార్ కురుమ గణేష్. నరేష్. శ్రీశైలం. వెంకట్ రెడ్డి. భీమయ్య. రాజు. తిరుపతయ్య. రాజీవ్. తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అత్యంత ప్రాముఖ్యత ప్రాచీనమైన శ్రీశైలం ఉత్తరబి ద్వారం శ్రీ ఉమామహేశ్వర దేవాలయ అభివృద్ధికి పెద్దబి ఎత్తున అభివృద్ధి చేస్తాం అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యంతో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని త్వరలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయ సందర్శనకు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారు అని తెలిపారు. ఆదివారం ఉమామహేశ్వర దేవాలయం ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తుల కల్పిస్తున్నటువంటి ఏర్పాట్లు సంబంధిత అధికారులను భక్తులను అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజుల్లో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచించి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తాం అని అన్నారు.అనంతరం దేవాలయ సందర్శనకు వచ్చిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి ఆలయ అధికారులు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి ఆశీస్సులు అందించారు.భక్తులకు అందిస్తున్నటువంటి అన్న ప్రసాదం కేంద్రాన్ని సందర్శించి అన్నదానానికి ఉపయోగించే ప్రదేశాన్ని శుభ్రత ఆహార నాణ్యత, లడ్డూల తయారీ, విధానం వాటిలో వాడుతున్న ప్రతి పదార్థాన్ని నాణ్యతమైన పదార్థాలను ఉపయోగించి వంటకాలు చేయాలని అధికారులకు సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, ఆలయ అధికారులు నాయకులు గోపాల్ రెడ్డి, రామనాథం, లాచ్చు నాయక్ ,మాజీ ఎంపీపీ లోక్య నాయకు , ఉమామహేశ్వర డైరెక్టర్ పవన్, కృష్ణ, పాల్గొన్నారు.

## అంతా నా ఇష్టం

- తీర్మానం లేకుండానే పల్లె ప్రకృతి వనం చెట్లను అమ్మివేసిన పంచాయతీ కార్యదర్శి
- ఫారెస్ట్ అధికారులకు సైతం సమాచారం ఇవ్వని వైనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గుడ్ల నర్వ గ్రామస్తులు






**బిజినపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనం కార్యక్రమంలో ప్రతి గ్రామాలలో పచ్చదనం ఉట్టి పడేలా ఉండాలని సంకల్పంతో ప్రతి గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు ఎంతో ఖర్చు చేసి చెట్లను పెంచి పోషిస్తున్నారు దీనిని కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు తాజాగా మండల పరిధిలోని గుడ్ల నర్వ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో కోనో కార్పస్ చెట్లను భారీగా పెంచారు అయితే గుడ్ల నర్వ పంచాయతీ కార్యదర్శి ప్రకృతి వనంలో ఉన్న చెట్లను గ్రామస్తుల సమక్షంలో ఎలాంటి తీర్మానం చేయకుండానే వ్యాపారులకు అమ్మివేసిన ఘటన వెలుగు చూసింది ఆదివారం చెట్లను తొలగిస్తున్న క్రమంలో గ్రామస్తులు అడ్డుకొని ఆందోళనకు దిగారు పంచాయతీ కార్యదర్శి చెట్లను అమ్మేటప్పుడు కనీసం ఫారెస్ట్ అధికారులకు సైతం సమాచారం ఇవ్వకుండా అంతా నా ఇష్టం అనే చందంగా వ్యవహరించాలని గ్రామస్తులు విమర్శిస్తున్నారు దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరడంతో కోనో కార్పస్ చెట్లు ఉండటం వలన శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందుకే వాటిని తొలగించి పండ్లు పూల మొక్కలను పెంచాలని ఉద్దేశంతో ఆ మొక్కలను అమ్మివేసానని వివరణ ఇచ్చారు ప్రకృతి వనంలో ఉన్న చెట్లను తొలగించేందుకు తీర్మానం రాసుకున్నామని కానీ సోమవారం గ్రామ పెద్దల ముందర తీర్మానం చేద్దామని అనుకున్నామని తెలిపారు ఏది ఏమైనా పంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.

## బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం

### బిబీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లవణ్య



**చారకొండ :మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు శాంతి గూడెంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుమల లావణ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి కిరణ్ గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొగిలి కన్న లతో కలిసి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లావణ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు సురకరపు పవన్ కుమార్ గౌడ్, బీజేవైఎం మండల నాయకులు సురకారపు అనిల్ గౌడ్, నాయకులు పబ్బు రఘు గౌడ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456